"పూర్వ శంకరాచార్య సంస్కృత మాతృభాష" "దమ్మా, కాలం వృథా చేయకండి అవండి" అని వారు నినాదాలిచ్చారు.

చైనా, మలేషియా దౌత్య సంబంధాలు

టోకియో, జూన్ 1

చైనా, మలేషియాలు రాయబారస్థాయిలో దౌత్యసంబంధాలు ఏర్పాటు చేసుకున్నట్లు పెకింగ్ రేడియో విన్న తెలియజేసింది.

పెకింగ్‌లో పై మేరకు సంయుక్త ప్రకటనపై సంతకాలు జరిగాయని తెలిపింది.

పైనా ప్రధాని చౌ-ఎన్-లై మలేషియా ప్రధాని టున్ అబ్దుల్ రజాక్‌లు ప్రకటనపై సంతకాలు చేశారు.

బంగ్లా ప్రధానికి మాతృ వియోగం

ఢాకా, జూన్ 1

బంగ్లాదేశ్ ప్రధాని శ్రీ షేక్ ముజిబుర్ రహ్మాన్‌తల్లి శ్రీమతి సాహెరాబాను గోపాల్‌గంజ్‌లోని తుంగిపారాలో నిన్న మృతి చెందారు. ఆమెవయస్సు 85 సంవత్సరాలు.

వ్యవసాయ కార్మికుల డిమాండ్ల దినం

రాష్ట్రమంతటా ప్రదర్శనలు

ఒంగోలు, జూన్ 1

కృష్ణాజిల్లా అందరు జోను హాలు నుండి వెయ్యిమంది వ్యవసాయ కార్మికులు, చేనేత కార్మికుల ప్రదర్శన జరిగింది.

అఖిలభారత వ్యవసాయకార్మిక సంఘం ఆదేశానుసారం కృష్ణాజిల్లా చేనేతసంఘం ఆధ్వర్యాన. అఖిలభారత వ్యవసాయకార్మిక సంఘ ఆదేశానుసారం అందరు తాలూకా వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యాన యీ ప్రదర్శన జరిగింది.

జిల్లా చేనేత సంఘ నాయకులు శ్రీయుతులు బి. జానాబత్తుల కోట వెంకటరెడ్డయ్య, తమ్మంశెట్ల వీరరామయ్య, జి. లూకా వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీయుతులు బళ్ళ వీరరావు, జాతిపాటి భాగేశ్వరరావు, జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ మోదుమూడి శ్రీహరిరావు, తాలూకా పార్టీ నాయకులు శ్రీ మెట్లవీరయ్య, బందరు పట్టణ కమ్యూనిస్టునాయకులు శ్రీ పి. బాబు, యువజన నాయకులు శ్రీ ఎం. రామారావు తదితరులు నాయకత్వం వహించారు.

ప్రదర్శన కళాశాల అవిసుకు చేరిన అనంతరం అవిసు ఆవరణలో బహిరంగ సభ జరిగింది. సభలో శ్రీ మోదుమూడి శ్రీహరిరావు, చేనేత, వ్యవసాయ కార్మికుల కోర్కెలు, అధిక ధరల వ్యతిరేక ఉద్యమం గురించి ప్రసంగించారు.

అంతర్వేదిపాలెం ఫిర్కాలో ప్రచారం

రాజోలు, జూన్ 1

తూర్పుగోదావరిజిల్లా అంతర్వేదిపాలెం ఫిర్కాలో గతనెల 28 వ వ్యవసాయ కార్మికుల కూలిరేట్ల పెంపకం కొరకు పైకిట్లపై ప్రచారం జరిగింది.

శ్రీయుతులు దేవ మునయ్య, కడలి నారాయణ, బత్తుల రత్నం, నల్ల కృష్ణ మూర్తుల నాయకత్వాన 20 మందిగల దళం రామలింగాలంక, దిండి, పేడిశర్ల పాలెం, గుడి పెద్దంక, మల్కిపురం, అంతర్వేదిపాలెం, పసివేదల్ల, రామేశ్వరం, గుడిమూల గొంది, అంతర్వేది, శేషదానుపాలెం, మోరి, జగ్గన్నపేట తదితర గ్రామాలలో ప్రచారం చేశారు.

ఈ ప్రచారం వ్యవసాయ కార్మికుల్లో సంతసం, కలిగించింది.

ఏలూరు॥లో వ్యవసాయ కార్మికదళం ప్రచారం

ఏలూరు, మే 28

అఖిల భారత వేతన వ్యవసాయ సంఘం ఏలూరు నగరంలోని వ్యవసాయ కార్మికోద్యమాన్ని పటిష్టం చేయటకు, అక్కడ కూలి రేట్ల సాధనకై శ్రీయుతులు రామిశెట్ల వెంకటేశ్వరరావు, పంపిన కృష్ణ, కొల్లి నర వెంకటేశ్వరరావుల నాయకత్వాన 50 మంది దళంగా ఏర్పడి పైకిట్లపై ఏ యా రు తాలూకాలో 18 గ్రామాల్లో వ్యవసాయ కార్మిక డిమాండ్లపై ప్రచారం జరిపారు. వివిధ గ్రామాల్లో సమావేశ జరపటాలు సంచారం.

వ్యవసాయ కార్మికులకు భూములు, ఇళ్ళ స్థలాలు, అధిక కూలి, రైతులకు కంచెలకు రేట్ల ప్రకారం ఎరువులు, సామాన్యుల నారలు తగ్గటానికై అధిక రుసుము తగ్గించాలనే విషయాలతో సంచారం చేశారు.

మంగళగిరిలో చేనేత కార్మికుల ప్రదర్శన

మంగళగిరి, జూన్ 2

అఖిల భారత చేనేతసంఘం, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపునందుకుని జూన్ 1వ తేదీన మంగళగిరిలో చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యాన ప్రదర్శన జరిగింది. ప్రదర్శనలు. చేనేత కార్మికుల సమస్యల గురించి, వ్యవసాయ కార్మికుల సమస్యల గురించి డిస్కౌంటీతహసీలుదారుకు మెమొరాండాలు యిచ్చి కేంద్రప్రభుత్వానికి పంపించవలసిందిగా కోరారు.

ప్రదర్శనకు పట్టణ చేనేత కార్మికసంఘం అధ్యక్షులు శ్రీ బి. రామకృష్ణ, కార్యదర్శి శ్రీదిమ్మనాగమూషణం. తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ ఆకుల నరసిం కృష్ణయ్య, సహాయ కార్యదర్శి శ్రీ తొన్నం రామిరెడ్డి తాలూకా కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ రావుల రామిరెడ్డి నాయకత్వం వహించారు

ప్రదర్శన అనంతరం మధ్యాహ్న జరిగిన బహిరంగసభకు శ్రీ దిమ్మన నాగభూషణం అధ్యక్షత వహించారు. శ్రీ జి. రామకృష్ణ సభ ఉద్దేశ్యం వివరించారు.

సభలో రాష్ట్ర కమ్యూనిస్టు కార్యదర్శి వెనకటేష్ ప్రధాన కార్యదర్శి శ్రీ వల్లూరు గంగాధరరావు, జిల్లా చేనేత సంఘం అధ్యక్షులు శ్రీ గంజి మునయ్య, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి, శ్రీ ఆకుల శివరామకృష్ణయ్య లు యా కా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి, శ్రీ నాళ్ళ రామకృష్ణయ్య గార్లు మాట్లాడుతూ అహార పదార్థాల ధరలు, నూలు ధరలు వివరించగా వెనకటంసభర సామాన్య ప్రజా సమస్యలు పరుగుతున్న విషయాలను వివరించి నీటి పరిష్కారం చేనేత కార్మికుల, వ్యవసాయ కార్మికుల సంయుక్త పోరాటాల ద్వారానే జరుగుతుందని వివరించారు.

వక్తలు అధ్యక్షత వహించిన శ్రీ నాగభూషణం దీనాలో జరిగిన అఖిలభారత చేనేత సదస్సు చేసిన తీర్మానాలు వివరించి అటి అమలుకు చేనేత కార్మికులు పోరాడాలని అరపాలన్నారు. (ప్రెస్ క్లబ్.)

తవిగిరి తాలూకాలో

అనిః భారత వ్యవసాయకార్మిక మహాసభ పిలుపుమేరకు జూన్, 1 వ తేదీ కార్యక్రమములో భాగంగా తవిగిరితాలూకా వ్యవసాయ కార్మిక సంఘ ఇనరరబాడి మహాసభలు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ కె. వీ. సుబ్బయ్య అధ్యక్షతన మే 31 వ తేదీన ఎడుదారిపల్లి గ్రామములో జరిగినవి. సమావేశమునకు 10 గ్రామాలనుంచి 150 మంది హాజరయ్యారు.

సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ గుజ్జల యిల్లమందారెడ్డి, అఖిలభారత వ్యవసాయ కార్మిక మహాసభ ప్రాముఖ్యతను గురించి, సమావేశ యిచ్చిన కూలిరేటు పెంపక కార్యక్రమమును గురించి వివరించారు.

శేషగిరి రాష్ట్రములో బర్మాసంఘటన ప్రభుత్వము వ్యవసాయ కార్మికుల కూలి పెంపుదలకు, పరిస్థితులపై కొరకు, వారిపక్ష భద్రతకు చేసిన చట్టాలను గురించి అయన వివరించారు.

జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ కోటపాటి గురుస్వామిరెడ్డి, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘకార్యదర్శి యమ్. హనీఫ్ సమావేశంలో ప్రసంగించారు.

పామూరు కేంద్రంలో

జూన్ 1 వ తేదీ కార్యక్రమములో భాగంగా కనిగిరి తాలూకా పామూరు కేంద్ర వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సమావేశం 100 మందితో తాలూకా వ్యవసాయకార్మికసంఘకార్యవర్గ సభ్యులు శ్రీ పై. నాయ్యు ఆధ్యక్షతన మే 30 వ జరిగినవి. సమావేశమునకుముందుగా అమరవీరుల గ్రామం నుంచి ఎడ్లబండ్ల హోరంగా ఊరేగింపు.

సమావేశములో రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ గుజ్జల యిల్లమందారెడ్డి వ్యవసాయ కార్మిక మహాసభ ప్రాముఖ్యతను గురించి, సమావేశ యిచ్చిన కూలిరేటు పెంపక కార్యక్రమమును గురించి వివరించారు.

తర్వాత జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కోటపాటి గురుస్వామిరెడ్డి, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘకార్యదర్శి యమ్. హనీఫ్ సమావేశంలో ప్రసంగించారు.

పామర్రు కేంద్రంలో

జూన్ 1 వ తేదీ కార్యక్రమములో భాగంగా కనిగిరి తాలూకా పామూరు కేంద్ర వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సమావేశం 100 మందితో తాలూకా వ్యవసాయకార్మికసంఘకార్యవర్గ సభ్యులు శ్రీ పై. నాయ్యు ఆధ్యక్షతన మే 30 వ జరిగినవి. సమావేశమునకుముందుగా అమరవీరుల గ్రామం నుంచి ఎడ్లబండ్ల హోరంగా ఊరేగింపు.

సమావేశములో రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ గుజ్జల యిల్లమందారెడ్డి వ్యవసాయ కార్మిక మహాసభ ప్రాముఖ్యతను గురించి, సమావేశ యిచ్చిన కూలిరేటు పెంపక కార్యక్రమమును గురించి వివరించారు.

తర్వాత జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కోటపాటి గురుస్వామిరెడ్డి, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘకార్యదర్శి యమ్. హనీఫ్ సమావేశంలో ప్రసంగించారు.

పౌదిలిలో

జూన్ 1 వ తేదీన పౌదిలి కేంద్రములో వ్యవసాయ కార్మిక చేనత హెచ్చింపు దినము జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి 25 గ్రామాలనుండి 100 మంది పైగా కార్యకర్తలు హాజరయ్యారు. సమావేశానికి తాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ కె. హనీఫ్ వి వ సభ్యులు అధ్యక్షత వహించారు.

వ్యవసాయ కార్మిక చేనత పెంపక పథకం ప్రకారం కనీస జీతాలు చేయవలసిన ప్రాముఖ్యతను శ్రీ యిలమందారెడ్డి వివరించారు. ఖరీఫ్ సీజన్‌లో చేయవలసిన కార్యక్రమములో భాగంగా మన రాష్ట్రం తన కర్తవ్యాన్ని నిర్వర్తించాలని చెప్పారు.

అన్ని గ్రామాలనుండి వచ్చిన కార్యకర్తలు వారిగ్రామాలలో ప్రస్తుతం ఇస్తున్న రేట్లను వివరించారు రాష్ట్రసభ నిర్ణయించిన రేట్లు స్వీకరించకపోవు కారణాలు సంబంధించి పోరాట నివారణాన్ని చూపించారు. శ్రీ యస్. కాశిరెడ్డి సభలో మాట్లాడారు. శ్రీ యస్. కాశిరెడ్డి సభలో మాట్లాడారు.

ఇరవైమంది రెండుమూడురోజుల్లో జూన్ 4 కార్యక్రమములో భాగంగా వ్యవసాయ కార్మికుల సమావేశాలు 5 కేంద్రాలలో జరిగాయి. గరిమెణపెంట, మర్రిపూడి, గోగినేనివారిపాలెం గ్రామాలలో శ్రీ కాశిరెడ్డి జరిపారు. కొనకనమిట్ల, చింతగుంట పమ్ము రాళ్ళపాలు గ్రామాలలో శ్రీ వల్లూరు బాలాజీ, రాజుపాలెం గ్రామంలో శ్రీ మజార్‌వల్లి, మునగపాడు, గొట్లగట్టు గ్రామాలలో శ్రీ చిన మల్లయ్య సమావేశాలు జరిపారు. ఇంకా ముఖ్య కేంద్రాలలో సమావేశాలు జరపాలని నిర్ణయించారు.

భారతకు జెకోస్లావేకియా, హంగరీల హామీ

పనిమయిన పప్పుధాన్యాల కొనుగోలుకు

మాస్కో, జూన్ 1

భారతదేశానికి పనిమయిన పప్పుధాన్యాలను కొనుగోలు చేయటానికి హంగరీ, జెకోస్లావేకియా ప్రభుత్వాలు సమ్మతి యిచ్చినట్లు ఈ రెండు దేశాలలో పర్యటిస్తున్న భారత అధికార వాణిజ్య ప్రతినిధి వర్గానికి తెలిపి యిచ్చినట్లు ఇక్కడికి అందిన వార్తలద్వారా తెలుస్తున్నది.

వాణిజ్యశాఖ కార్యదర్శి మంత్రి శ్రీ ఎస్. నాథ్ నాయకత్వాన గల ప్రతినిధి వర్గానికి ఈరెండుదేశాలు పై విధంగాహామీయిచ్చాయి.

తుట్టు మిమ్ము, హైదరాబాద్ ప్రెస్, ట్రాన్సిస్టర్లు అదితరాలను కొనుగోలు చేయగలమని జెకోస్లావేకియా, ప్రతినిధి వర్గానికి తెలిపాయి అనేసింది.

భారతదేశానికి అత్యాధునిక మ్యూనిషిన్, త

స్వంత బ్యాచీల సౌకర్యార్థం ప్రత్యేకాదేశాలు జారీ చేయవచ్చా?

వినుకొండ ఆర్.టి.సి. డిపో సూపరవైజర్ చేస్తున్నది ప్రజాసేవా? లేక అధికార దుర్వినియోగమా?

గుంటూరు, జూన్ 2

గుంటూరుజిల్లా వినుకొండ ఆర్. టి. సి. బస్ డిపో సూపరవైజర్ శ్రీ పి. ఆర్. అప్పయ్య పెద్దవుల్లోవుండకూడా తన స్వంత బ్యాచీల సౌకర్యార్థం పెద్దాళ్ల బస్సులో ప్రయాణించేటప్పుడు, ప్రయాణీకులు ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యాలను పరిపాలనా కారణాల రీత్యా పరిమితం చేస్తున్నారో ఒక కండక్టరును నుండి కొండనెనరకు తన బ్యాచి ఒకటి బస్సులో ప్రయాణిస్తుందని, కావలికి, ఆ బస్సు 15 గంటలకు ఎట్టి పరిస్థితిలోనైనా చేరవలసివుంటుందని కండక్టరును ఆదేశించారు గత నెల 16 న వ్రాసిన లేఖ ఇది.

ఇదివరలో తన బ్యాచీల బస్సుల్లో ఎక్కించినందుకు కండక్టర్లు అనేమంటే వారిని ట్రాన్స్‌ఫర్లు చేయించినారు.

అసలు యిలవిధమైన బ్యాచీలెవరో వెంటనే పై అధికారులు కూపీలిని అధికార దుర్వినియోగం చేసిన యితని వెంటనే బర్తరఫ్ చేయాలని ప్రజలు కోరుచున్నారు.

అంతమముంగు నెల 23 న వినుకొండ, మాచర్ల (ప్రయాణికుల్లో) కొత్తపిట్టను బస్సును మధ్యాహ్నం రద్దుచేసి, ఎ.పి.టి.డి. 6140 బస్సును, సాయిత్రి గంటలకు వినుకొండ తిరువలికి (వర్కింగ్ లేకపోయినా) పంపినారు. దీనికి మామూలుగా పెనలరీ చార్జీ వసూలు చేయాలి. కానిఅర్థికపరీ చార్జీ వసూలు చేయించినారు. దీనివల్ల డిపోకు నష్టం వచ్చింది,

పంచిపెట్టిన రద్దుచేయుట, చెడిపోయిన బండ్లను నడుపుటవల్ల నష్టాలుపోవు నష్టాలు నానాయిబ్బందులు పొందుచున్నారు.

డిపో నిర్వహణ అరాజకంగా వున్నది. డైమ్‌కు ఎ బస్సోడు. అసలుబస్ వుంటుందా వుండదా అనేది అనుమానమే. యిది డైరెక్టరీనం డిపో అని ప్రజలను కోరుచున్నారు

గనుక వెంటనే ఈ యస్. ఐ. సి. ఇన్వెస్టిగేట్ చేసి విచారించవలసినదిగా ప్రజలు కోరుచున్నారు (వి.వి)

గోదుమ మిగులు నిల్వలుస్వాధీనానికై అధికారులకు ఆదేశాలు

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంచే

లక్నో, జూన్ 1

రేపటి నుండి రైతులవద్ద గోదుమ మిగులు నిల్వలను స్వాధీనం చేసుకోవలసిందిగా జిల్లా అధికారులకు అధికారాధికారులద్వారా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పెరిగిన కార్యక్రమంలో కార్యాచరణకోసం దిగింది.

భూస్వాములు, ధనిక రైతుల నుండి యీ కార్యక్రమం ప్రారంభించబడ్డాయి జిల్లా మేజిస్ట్రేటులకు ఆదేశాలిచ్చింది.

ప్రభుత్వ నంపటీ ఏర్పాటుద్వారా పట్టణ ప్రజానీకానికి అందజేసేందుకై కోట పెట్టిన 20 వేల టన్నుల నెల వారీ కోటాను తగిలి పురుడగదిందర్శించింది రాష్ట్ర) ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.

భూసహకార పథకాలకు రు. 1 కోటి

మంత్రి సుబ్బారావు వెల్లడి

ఏలూరు, మే 31

భూ సహకార పథకాలకు ఈ సంవత్సరం రు.1 కోటి ప్రభుత్వం వ్యయం చేస్తుందని, అందులో రు. 8 లక్షలు పశ్చిమ గోదావరికి అర్హిస్తుందని రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు నిన్న యిక్కడ తెలిపారు.

వచ్చిన గోదావరిజిల్లా మైనారిటీస్, వెనుకబడిన వర్గాల సహకారానికు ప్రారంభోత్సవం జరుపుతూ, వెనుకబడిన వర్గాలను, ఇతర సహకార సంఘాలకు మరో రు. 1.3 కోట్లు తేలాయిందనదినట్లు ఆయనతెలిపారు.

కాంట్రాక్టు సేషన్, ఫీల్డ్ వర్కర్ బోనస్ సంబంధిత కార్యక్రమాలు తీసుకోవడగలవని ఆయన తెల్పారు.

శ్రీకాకుళంజిల్లాలోని సహకార జనవరి మిల్లులకు ప్రభుత్వం రు. 20 లక్షలు బాకా మూల ధనం క్రింద చెల్లించినట్లు తెలిపారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు పార్లమెంటు సభ్యులు శ్రీ కె. సూర్యనారాయణ అధ్యక్షతవహిస్తూ వ్యవసాయ ప్రాధాన్యం గల పరిశ్రమలను, కార్మికుల అభివృద్ధికోర్కెను ఎల్లవేళలా చేయాలని విజ్ఞప్తి చేశారు.

అక్షరాల విలువజేసే మండీ పత్తి దగ్గం

మద్రాసులో

మద్రాసు, జూన్ 1

ఇక్కడి బకింగ్‌హోం, కర్నాటక్ మిల్లుల గోడౌన్లలో నేటి మధ్యాహ్నం అగ్నిప్రమాదం సంభవించి అక్షరలక్షల పాయలు బూడిదచేసే ముడిపత్తి దగ్ధమైపోయినట్లు ఫైర్ బ్రిగేడ్‌వారు తెలిపారు.

ఒక మిల్లు ఉద్యోగితోపాటు మరో యిద్దరు ఫైర్ సర్వీసు అధికారులు అగ్నిప్రమాదంలో గాయపడ్డారు.

మంటలను అదుపులోకి తెచ్చేందుకు మిల్లులలోని అగ్నిమాపకదళాలు గాక 18 అగ్నిమాపక యూనిట్లు పనిచేశాయి.

రెండు గంటలసేపు మంటలు చెలరేగిన యీ దుర్ఘటనకు కారణం తెలియలేదు.

పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

ఆలమూరు తాలూకాలోకూలిరేటు పెంపుకై ప్రచారం

ఆలమూరు, జూన్ 1

ధరల పెరుగుదలను అరికట్టాలనీ, వ్యవసాయ కార్మికుల కూలిరేట్లను హెచ్చించాలనీ డిమాండు చేస్తూ తూర్పుగోదావరి జిల్లా ఆలమూరు తాలూకాలో 25 గ్రామాలలో ఒక దళం పై విశ్వాసపై తిరిగి ప్రచారం చేసింది. ఈ ప్రచారం మే 28 న జరిగింది.

ఈ కార్యక్రమానికి శ్రీయుతులు జె.వి. సూర్యనారాయణ, యం. సత్తిబాబు, పి. సుంగరాజులు నాయకత్వం వహించారు.

శాసనసభ్యుల ఎన్నికలకార్యక్రమం

హైదరాబాద్, జూన్ 1

రాష్ట్ర) శాసనసభ నియోజకవర్గంనుండి 1976 లో రాష్ట్ర శాసనసభకు జరిగే ద్వైవార్షిక ఎన్నికలలో 10 స్థానాలకు ఎన్నిక జరగాల్సివుంది. క్రింద పేర్కొన్న నియోజక వర్గాలలో ఎన్నికలు జరిపేటి మరియడంచేత ఖాళీగా ఏర్పడుతున్నాయి. శ్రీ యుతులు అబ్దుల్ రహీమ్‌ఖాన్, తోట రామస్వామి, గొట్టిముక్కల ప్రభాకర్ రావు, గుంటూరు భావయ్య, కొణిజేటి రోశయ్య, సయ్యద్ అమీదుల్లాహుసైని, పి. వి. రావు, ఆర్. కె. యదేంద్ర, యం. జి. జ్ఞానమణి, ఎ. జి. సుదాకరరావు, కె. శ్రీపతిరావు, కె. రెడ్డి.

ఎన్నికల ప్రధానాధికారి అమోదించిన ఎన్నికల కార్యక్రమం ఈ క్రింది విధంగా వుంది.

నామినేషన్లదాఖలుచేయడానికిచివరిగడువు జూన్ 17 తేది స్క్రూటినీ జూన్ 18 తేది. ఉపసంహరణకు ఆఖరిగడువు జూన్ 24 తేది. పోలింగ్ జూన్ 27 తేది.

జూన్ 30 తేదీ లోపల ఎన్నికలు పూర్తి అవుతాయి.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఎన్నికలు తీరు తెన్నులు

న్యూఢిల్లీ, జూన్ 2

దిల్లీలో లోపాయి కారీగా జరిగే కుమ్ములాటలతో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సతమత మవుతోంది. తిరుగుబాటు కాంగ్రెస్ వాదులను ధిక్కరిస్తూ పిలిచింది. గవూర్ మంత్రి వర్గాన్ని పూర్తిగా జరగనీయరని సౌభ్రాతృత్వం, నాయకత్వంలో ఏ మార్పు చెయ్యాలన్నా, దాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ మాత్రమే చెయ్యగలదని స్పష్టం చెయ్యడం జరిగింది.

ఏదైనా, దిల్లీలో యీ గొడవలు కూడా కాబట్టి ఒక్క శంకర్‌దయాల్ శర్మ చేతిమీదుగానే జరగడం లేదనీ, అది ఎక్కువగా ఉపరాష్ట్రపతి వీ.వీ.గిరి చేతిమీదగానే జరుగుతున్నట్లుంది. కేరళ పాండే వ్యవహారం గుర్తిస్తున్న జానారెడ్డి కూడా, దీక్షిత్ దక్షతమీద అంత నమ్మకమున్నట్లు లేదు.

గవూర్ మంత్రి వర్గాన్ని, దానిశోభాన్ని శాసనసభనూ రద్దు చెయ్యాలన్న నినాదంతో మితవాదులే త్రిశ్రేణిగా దిగకముందే, ముక్తా కీచులాటలలో జరగకతప్పదుతున్న దీపావళి కాంగ్రెస్‌లోని ముక్తాన్నీ కూడా, అతనిపై ఒక్కుమ్మడిగా దాడి చెయ్యడి పన్నాది కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి సిద్ధం నొప్పిగా తయారైంది.

1969 74 రోజులనాటి నవోన్మేష వరిస్థితులనుండి క్రమంగా వతనం చెందుతూ ముక్తా కీచులాటలు, అవకాశవాదం, అవినీతులలో కూరుకుపోయిన కాంగ్రెస్ దీపాలలో ఎర్పడిన గందరగోళం నుండి బయటపడటం, యింతలో సాధ్యమైననేసీ కాదు.

ఆర్థిక విధానాల్లోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా యీ దిగజారుడు స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్‌లో మితవాదుల బలం క్రమంగా పెరగడానికి అత్యున్నతవర్గాల 'తబర్ధ కాస్త్రాల' ధోరణే కారణం. ఉదాహరణకు పార్లమెంటరీ పార్టీ ఎన్నికల్లో

న్యూఢిల్లీ లేఖ

పోటీ జరిగితే కొంపలు మునుగుతుపోయే పరిస్థితేనని, మే 7 న ఇందిరాగాంధీ ప్రకటించింది.

'పట్టించుకోని' ఇందిర

ఆనిడగారమో పట్టించుకోకుండా వుంటే మరొకవంక అమెరికా చెప్పుకొని, దీక్షిత్, యశ్పాల్ కపూర్‌లు మితవాద అభ్యర్థుల తరపున తమ చిత్తం వచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. మే 13 నాటి ఫ్రెమ్స్ ఆఫ్ ఇండియా యీ వివరాలను స్పష్టంగా చర్చించింది.

ఇరుకునపడ్డ దీక్షిత్‌గారు

పోటీలేకుండా కార్యవర్గం ఎన్నికలు జరపడంలో దీక్షిత్ విఫలమయ్యాడు. ఉన నాయకత్వ నవనికి ఎ. ఎ. శర్మను అధికరించిందిగా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కొత్త రఘురామయ్య అన్ని రాష్ట్రాల వారికి పోను చేశాడు. అదే నవనికి పోటీ చేస్తున్న సాలేహాయ్ అబ్దుల్ కాదర్‌ను ఎ. ఎ. శర్మకు అనుకూలంగా పోటీ నుండి ఉప సంహరించుకోవలసిందిగా యశ్పాల్ కపూర్ అయాదిత నలహా యిచ్చారు అని కూడా ఫ్రెమ్స్ ఆఫ్ ఇండియా పేర్కొంది.

ఇటీవల కాంగ్రెస్ అనుసరిస్తున్న దిగజారుడువిధానాలమధ్యనే పార్టీ ఎన్నికల్లో మితవాదులు గెలిచేదేనన్న విషయం తెలిపేదే. గుత్త సంస్థలకు, స్వార్థపర వర్గాలకు తోహమంచేస్తూ, కార్మికవర్గ ప్రయోజనాల పేరు చెప్పినా కన్నుమరుగవుతూ వుండే పరిస్థితుల్లో అది సహజమే కూడా. రైల్వే సమ్మెపట్ల మొత్తంగా వుండడమే ఎన్. ఎ. కాదర్ ఓటమికి కారణమని కూడా రాజకీయ వ్యాఖ్యాతలు చెప్తున్నారు.

అయితే, రాజకీయ రంగం వలా చిత్రమైనది. దీక్షిత్, కపూర్ ముక్తా తయారు చేసిన జాబితా ఎన్నికలలో ఏ మూలకు కొట్టుకు పోయిందో తెలియదు. అందుకు విస్పష్టమైన మరో మితవాద ముక్తా ఎన్నికై తూర్చుంది. ఇందిరాగాంధీపట్ల వైముఖ్యం ప్రదర్శిస్తూ వుండే పంచదేష్ సింగ్‌కు 289 ఓట్లు రాగా, దీక్షిత్ అభ్యర్థి మోహిందర్ సింగ్ గిల్‌కు 149 ఓట్లు వచ్చాయి.

యశ్‌పాల్ కపూర్ కి వ వాడుగా రాజ్యసభ నుండి ఎన్నికకాగా, లోకసభ కార్యదర్శి నవనికి "అధికార" ప్రతినిధులైన వి. కె. దాస్‌చౌదరి, ఏ. ఎమ్. సయీదుల్లా చిత్తుగా ఓడిపోయారు.

కాంగ్రెస్‌లోని వామపక్షానికి చెందిన ఉన్నికృష్ణన్, వసంత సాఠేలు ఓడిపోయారు. రాజ్యసభ ఎన్నికల్లో ఓటుకోసం గెలిచిన లోకసభ నియమంలో మరుగు మోసంగా ఓడిపోయారు. గెలిచిన నవనికి కపూర్ స్వతంత్ర గెలిచిన 14 మందికోసూ పట్టదివస జాబితా వచ్చాడు.

అతని తన్నాత స్థానంలో పట్నాయక్ అక్కి కాంతమ్మ గెలిచి ఓడ్రా లెక్కింపులు పేచీ పెట్టింది. (అందుకు నాయకత్వం నిముఖత చూపిన దాఖలాలేదు) కాని మొత్తం మీద నచ్చిన ప్రతిపాదన మూలంగా ఆ ప్రయత్నం విరమించుకోబడింది.

ఎ. ఎ. శర్మకు అనుకూలంగా సాలిబాయ్ అబ్దుల్ కాదర్‌ను పోటీ నుండి విరమింపజేసిన ఒత్తిడి చేసిన యశ్‌పాల్ కపూరని ఇందిరాగాంధీ కూడా

తెలుగు టైపురైటింగ్

మహాశయా,

ఆంధ్రప్రదేశ్‌లో "ప్రకాశ్ ఆంధ్ర ముద్రాలేఖిని" తెలుగు టైపు రైటర్లున్నవి యితర మిషన్లు ఏమీ లేవు 1973 వరకు కొన్ని సంవత్సరములవాటు ప్రకాశ్ ఆంధ్ర ముద్రాలేఖిని పై పరీక్షలు నిర్వహించారు. 1973 సెప్టెంబరు వరకు పరీక్షలు జరిగినట్లు వార్తా పరీక్షలు నిర్వహించలేదు.

ప్రభుత్వం మే 27 న సెప్టెంబరు నుండి 73 ప్రకాశ్ ఆంధ్ర ముద్రా లేఖిని పై తెలుగు టైపురైటింగ్ పరీక్షలు జరగనీ విద్యార్థులను తిరిగి పరీక్షలు నిర్వహించుటకు నిర్ణయించి పరీక్ష విద్యార్థులకు రిజిస్ట్రేషన్ నంబర్లు నిర్ణయించి హాలు టిక్కెట్లు, పరీక్ష పత్రములు పెంపుటకు పంపారు. కాని కానిపక్షంనెం 27న హోలాంగ్లరకు వెళ్లిన పిదప ప్రకాశ్ ఆంధ్రముద్రా లేఖినిపై విద్యార్థులకు పరీక్షలు నిర్వహించవద్దని చీఫ్ సూపరింటెండెంటుకు తంతి పంపారు.

ఒకవైపక్క తెలుగును ప్రోత్సహించుటకు పిదుకు ప్రభుత్వం పరీక్షలు నిర్వహించక పోవుట దాలా బాధాకరమైన విషయము. ప్రకాశ్ ఆంధ్రముద్రాలేఖినియన్ను ఇన్స్టిట్యూట్‌కి గవర్నమెంటువారు, యింతకు పూర్వమే తెలుగు టైపురైటింగుకి కూడా రికగ్నిషను యిచ్చి కొన్ని సంవత్సరముల పాటు తీసి మిషనుమీద పరీక్షలు నిర్వహించి యిప్పుడు ఆపుచేయుట హాస్యాస్పదము.

ఇట్లు

భువిలోట్ల వెంకటేశ్వర్లు,
రాజమండ్రి.

దారుణమైన అనువాదం

మహాశయా,

ఆంధ్ర యూనివర్శిటీవారు నిర్వహించిన బి. కామ్ మూడవ సంవత్సరం పరీక్ష పేపరులో తెలుగు అనువాదం దాలా దారుణంగా వుంది. ప్రతి పుస్తకం చివరలో వుండే "పారిభాషిక పదకోశావళి" ప్రచురించడంలో గల ఉద్దేశాన్ని అర్థం చేసుకో కుండా కొత్త అనువాదాలను పరీక్షాక్షేత్రంలో ప్రవేశపెట్టడం హాస్యాస్పదంగావున్నది.

ఇక ఆర్థిక వ్యాపార గణితశాస్త్రంలో నిలువలో లేకపోవడంతో "అప్పుకము లేదా జావసు" అనిఅర్థాయిస్తుంది. ప్రశ్నలు పద్యాయి. ఇంగ్లీషు పత్రాలకి తెలుగుపత్రాలకి వ్యత్యాసములుంటున్నవి ముద్రాలోపాలు గూడా హెచ్చుగా దొర్లుతున్నాయి.

ఇట్లు

యస్ సూర్యనారాయణమూర్తి
బి. కామ్. విద్యార్థి, పామర్రుకోట

పిడుగుపాటువల్ల గేదెమృతి

పిఠాపురం, జూన్ 1

ఇక్కడకు సమీపాన గల రెండు గ్రామాలలో పిడుగుపాటువల్ల పొలాలలో పనిచేస్తున్న 3 గురు రైతులు అక్కడి కక్కడే మృతిచెందారు. మరో యిద్దరు గాయపడ్డారు.

మారుజాతీకలప

కోత రద్దు వేలము

స్థలము జిల్లా పారెస్టు ఆఫీసు సామిల్లు డివిజన్, రాజమండ్రి

తేది, కాలము. 5-6-1974. గం. 11 ఉ

పరిమాణము సుమారు 113.280 ఘ॥ మీ॥ (4,000 ఘ॥ అ॥ లేక 114 మె॥ టన్నులు)

ఇతర వివరములు జిల్లాఫారెస్టుఆఫీసరు, సామిల్లు డివిజన్, రాజమండ్రినుండి పొందవచ్చును.

(సం.) కె. సుబ్బారావు,
జిల్లా అటవీశాఖాధికారి,
సామిల్లు డివిజన్, రాజమండ్రి.

తోషిబా పాప్యులారిటీ కంటెస్టు

మొత్తం 27 గల సమానా. ఎంట్రీ ఫీ లేదు. మీకు బహుమతి గెలవండి.

8	7	12
13	9	5
6	11	10

మొదటిబహుమతి : ఒకరాడ్‌డూప్ మోటారు సైకిల్ లేక టెలివిజన్ సెట్. 2 వ బహుమతి : ఒక టేపురికార్డర్ లేక ఆటోమేటిక్ కెమేరా 3 వ బహుమతి : (400 రు. 275లు చేసే తోషిబా ఆపాన్ సోడర్ జిరాండ్ ఆర్డినరర్ట్రాన్సిస్టర్ సగం ధరకే ప్రతి కుటుంబానికి ఒక జీవితాంత కానుక. ప్రమోషన్ల నిర్ణయమే చివరిది. 11 (పదకొండు)నుండి 13 (పదమూడు) వరకుగల అంకెలను ఒక అంకె ఒకసారిమాత్రమే వుపయోగించి బాణీగదు లను మూలగా, అడ్డంగా నిలువుగా ఎటుకూడినా మొత్తం 45 (నలుబది అయిదు) వచ్చేట్లు పూరించాలి. ఎంట్రీలకు పాదా కాగితం వాడాలి. గెలుపొందినవాడు పోస్టేజి, ప్యాకింగ్, తైవెన్సు ఫీ వారే చెల్లించాలి వలిలాలకు 45 పైసలు పోస్టలు స్టాంపులు పంపండి. ముగింపు తేదీ 24-6-74 రిజల్టు తేదీ 29-6-74

Director: **Binaca Enterprises**
Kasabpura (V. A) Delhi-6

లెనిన్ - యేరిన రచనలు

(మొదటిభాగం)

ప్రగతి ప్రచురణలు, మాస్కో. వెల : రు. 1-25

సామ్రాజ్యవాదయుగంలో జాతులకు తగినట్లు, మార్క్సిజాన్ని వ్యవస్థాత్మకంగా అభివృద్ధి చేసిన మహానాయకుడు లెనిన్. మార్క్సిజం-లెనినిజం విడదీయ వీలు లేని ఏకైక సిద్ధాంతం. ఈ మహానాయకుని రచనల నుండి ముఖ్యమైన వ్యాసాలను ఏరి, నాలుగు భాగాలుగా ప్రగతి ప్రచురణాలయంవారు ప్రకటిస్తున్నారు. అందులో మొదటి భాగం యిది.

ఇందులో సిద్ధాంత విభాగము, వ్యూహం, ఎత్తుగడలకు చెందిన విభాగము, వారుల స్వయం నిర్ణయహక్కుకు సంబంధించిన వివరణ-ఈ మూడు అంశాలూ ఉన్నాయి.

వర్తమాన ప్రపంచ పరిణామాలకు మార్గదర్శకమైన జరదీపిక మార్క్సిజం-లెనినిజం. ఇదొక అంతర్జాతీయ సిద్ధాంతం. పీడితజనుల, కిరాయివిరోధుల నుండి నిరంతరం కాపాడుకుంటూ తనకుతాను పదును పెట్టుకుంటూ ముందుకు పొగుతున్న శాస్త్రీయ సిద్ధాంతం యిది.

2. లెనిన్-గ్రామీణ వేదలకు

ప్రగతి ప్రచురణాలయం, మాస్కో. వెల : రు. 0-60

కార్మిక రైతాంగ బలమైన జాతీయ ప్రజాతంత్ర విప్లవానికి ఇదును. రైతాంగ సహకారంతోనే, ముఖ్యంగా పేద రైతాంగ సహకారంతో రష్యన్ తొలిపిక్కులు పోషిస్తూ విప్లవాన్ని జయప్రదం చేశారు. పెట్టుబడిదారీ అభివృద్ధి నిరోధకమని, వారిని శత్రుకూటమిలో చేర్చాలని వాదించిన ట్రాట్స్కీ దుష్ట సిద్ధాంతాన్ని విశదంగా విమర్శిస్తూ లెనిన్ వ్రాసిన అనేక వ్యాసాలలో ఇది ముఖ్యమైనది.

భారత రైతాంగ ప్రజానీకాన్ని, బూర్జువావర్గ ప్రభావం నుండి తొలగించి, కార్మికవర్గమైత్రి వైపుగా సమీకరించవలసిన కర్తవ్యాన్ని ఎదుర్కొంటున్న తరానికు ఈ రచనకు ఎంతో ప్రాముఖ్యమున్నది. ప్రతిరైతు కార్యక్రతవ్యక్తి చదివితీరాలి.

3. చెహోవ్ కథలు

ప్రగతి ప్రచురణాలయం, మాస్కో. వెల : రు. 2-75

1880 లో జన్మించి, 1903 లో అక్టోబరు విప్లవానికి 14 ఏండ్లు ముందే మరణించిన మహారచయిత చెహోవ్. ఆయన తీర్చిదిద్దినపరిమాణం ఈనాడు రష్యాలో లేదు. దీనా ఆయన రచనలు అజరామరాలు.

ఏమంటే చెహోవ్, సమకాలీన సమాజంలోని కుళ్ళును అణచివేతలను చిత్రించాడు నూతన సమాజాన్ని గురించి కలలుగన్నాడు.

ఆయన తన ప్రత్యేక్షత పరిణామాలను మాత్రమేకాక, భవిష్యత్తు యుక్క విశ్వజ్ఞ నరద్వనులను కూడా చిత్రించాడు.

చెహోవ్, పాఠకులనికి ఏజ్ఞప్తులు, బోధనలు చేయడు. పాఠకులిద్దరుకత్వం మీద నమ్మకంతో ఆయన రచనలు సాగుతాయి. అదే ఆయన విశిష్టత. చెహోవ్ కథలలో అనేకమ్యాజ్ఞాలలాంటి తొమ్మిది కథలు ఇందులో ఉన్నాయి.

వేడే శీఘ్రం క్రింది చిరునామాకు వ్రాయండి :

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఏలూరురోడ్ - విజయవాడ-2
విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్‌బజార్ - హైదరాబాద్

ఇండియన్ స్టాంపు సవరణ చట్టంలోని కొన్ని నిబంధనలు

హైదరాబాదు, మే 31

భారత రాష్ట్రపతి అనుమతి పొందిన ఇండియన్ స్టాంపు (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టం 1974 ఆంధ్రప్రదేశ్ గెజిట్ 1974 మే 28 న తేదీ ప్రత్యేక సంచికలో ప్రచురింపబడింది. 1974 జూన్ 1 వ తేదీ నుండి పై సవరణచట్టంలోని నిబంధనలు అమలులోకి వస్తాయి.

కొత్తగా వచ్చిరాబడిన ఆ చట్టంలోని ప్రధానాంశాలు స్థూలంగా ఈ క్రింది విధంగా వున్నాయి.

కొత్త షెడ్యూల్ - 1 ఎ లో పేర్కొనబడిన రెట్ల మేరకు స్టాంపు డ్యూటీ 1974 జూన్ 1 వ తేదీ నుండి చెల్లించాలి.

ప్రయాణ జాబితాలకు సంబంధించిన పత్రాలపై స్టాంపు డ్యూటీ 3 శాతం పెంచబడింది. తరవా దస్తావేజులు, తదితర దస్తావేజుల స్టాంపుడ్యూటీ 3/4 శాతం హెచ్చింపబడింది

అగ్రిమెంటు డ్యూటీ రు. 1/- గా నిర్ణయించబడింది. షెడ్యూల్ 31 మేరకు గరిష్ట అడ్జుడికేషన్ ఫీ (ఇండియన్ స్టాంపుచట్టం (రద్దు కలిగేటి స్టాంపు డ్యూటీ నిర్ణయించే పి) రు. 1/- నుండి రు. 15/-లకు పెంచబడింది.

కొత్త దస్తావేజుల స్టాంపు డ్యూటీ రేట్లు తగ్గించబడ్డాయి.

నిరామ హక్కువిధులకు సంబంధించిన కొత్త ఆర్టికల్ 49(బి), తనఖా విడుదల దస్తావేజులకు సంబంధించిన కొత్త ఆర్టికల్ 6ఎ (సి) క్రింద వాహనాలకు పై రోడ్డు చెల్లింపతలనిపుంటుంది.

'నిధులులేకుండా పనులు కొనసాగింపు పొరపాటే'

పేరుభొట్లపాలెం డీపీకేట్ విచారణలో

సాగర్ మాజీ ఆర్థిక సలహాదారు సాక్ష్యం

హైదరాబాద్, జూన్ 1

నాగార్జునసాగర్ క్రింద డీపీకేట్ ప్రధాన కాలువ, బ్రాంచి రాతికట్టడాలకు సంబంధించిన పనులు పూర్తిగావటానికి మూడు సీజనులు లేదా అంతకు మించిన కాలం పట్టవచ్చును. కనుక విధుల పరిస్థితి ఎలా వున్నప్పటికీ ఆ పనులను కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించడం పొరపాటేనని తాను అని వ్రాయవలుకున్నట్లు ఆర్థిక వ్యవహారాల మాజీ సలహాదారు శ్రీ ఎస్. రామయ్యర్ చెప్పారు.

పేరుభొట్లపాలెం డీపీకేట్ ప్రధానకం వ్యవహారం గురించి విచారణ చేస్తున్న న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామి ముందు శ్రీ రామయ్యర్ సాక్ష్యం యిస్తూ నివేదికలో తెలిపారు. నిధుల పరిస్థితి గూర్చి తనకు సమాచారం అందలేదని ఆయన అన్నారు. పేరుభొట్లపాలెం డీపీకేట్ ప్రధాన కంపనికి రెండవ న్యాయం కంట్రాక్టు యిచ్చిన సమయంలో శ్రీ రామయ్యర్ ఆర్థిక వ్యవహారాల సలహాదారుగా వున్నారు.

డీపీకేట్ ప్రధానకం పనులో కురదలా పనిని పూర్తిచేయడానికి గాను పనరించిన అంచనా ఆమోదంలోగా, కొత్త పెండ్లు పిందాలనే పరిపాలనకు తాను అంగీకరించినట్లు న్యాయమూర్తి అడిగిన ప్రశ్నకు శ్రీ రామయ్యర్ సమాధానం చెప్పారు. అయన ఇంకా ఇలా అన్నారు.

అధ్యాన్ను యి వ్వ రాదనే విషయం తన్నప్పటికీ ప్రత్యేక సంబంధాలలో ప్రభుత్వం అధ్యాన్నునుంచాలని చేయవచ్చు. ప్రభుత్వాధికారి ఈ నిర్ణయానికి రావడం సమంజసమే అయినా అనే విషయం నేనూ, ఆర్థిక శాఖలో వాడనుకాదు కాబట్టి నిధుల లభించగలవా అనే విషయాన్ని పరిశీలించి అవసరంలేదు" అని ఆయన అన్నారు.

మొదటి కాంట్రాక్టు రద్దు గురించి శ్రీ రామయ్యర్ ఇలా చెప్పారు: "పని కొంతమేరకు జరిగినప్పటికీ ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా, ఒప్పందం ప్రకారం పూర్తి రేటు కట్టి యివ్వవలసినదని సిఫారసు చేశాను. కంట్రాక్టరు తప్పులేదనదల్చుకుంటే అదనపు రేటు చెల్లించడానికి నిషేధం లేదు. ఈ పని విషయంలో కూడా కంట్రాక్టరు పొరపాటు లేదు.

"15 లక్షల రూపాయలు మేరకు పనిరహితం పెరిగిందాని కంట్రాక్టరు కోరు పూర్తి రేటు కట్టేటట్లైతే అధ్యక్ష మెట్లాగికి, చాలా రేటు ప్రకారం అయితే మొత్తానికి మధ్య తేడా ఉత్పన్నంవుతూ వాటుగు లక్షల రూపాయలు ఖర్చుకుంటుంది పూర్తి రేటు ప్రకారం యివ్వడమే సహేతుకం. ప్రభుత్వానికి లాభకారి. అందువల్ల ఆ విధంగా సిఫారసు చేశాను.

అధికారాలు దుర్వినియోగం

రెండవ కంట్రాక్టుదారు 12 లక్షల రూపాయలు అధ్యాన్ను యివ్వడం జరిగింది. గింది.

అంచనాలు లేకుండానే పనులు ప్రారంభం

పెండ్లు పరిధేయుందు పనరించిన అంతనాలు మంజూరు పొందడం అవసరమని దాపంబలేదు. పనరించిన అంతనాలు ఆమోదం పొందకుండా అనగా అంతనాలు లేకుండానే అత్యవసర పనులుచేయటానికి ఉపంతాలు వున్నాయి.

ఆర్థిక సలహాదారుగా నా పరిధిలోలేని అంశం కాబట్టి డీపీకేట్ ప్రధానకం పనులు అత్యవసరం అయినవా అనే విషయం చెప్పలేను, ఆర్థిక శాఖలో వాడనుకాదు కాబట్టి "నిధుల లభించగలవా అనే విషయాన్ని పరిశీలించి అవసరంలేదు" అని ఆయన అన్నారు.

రాష్ట్ర) ఐ. యస్. టి. యు సి వ్యవహారాలను (ప్రధానంత్ర పద్ధతులలో పద్ధతులు చెయ్యాలని కార్యాచరణ సంఘం కృత నిశ్చయంతో వున్నట్లు నవాబ్‌ఖాన్ నేడిక్కడ చెప్పారు.

ఐ.యస్.టి.యు.సికి అనుబంధంగావుండిన 80 శాతం యూనియన్లపై కార్యాచరణ సంఘం అధికారంగలిగివున్నట్లు ఆయన తెలిపారు.

నాతేపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు

లక్నో, జూన్ 1

అజాంగార్ జిల్లా నాతేపూర్ నియోజక వర్గం నుండి ఉత్తరప్రదేశ్ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జగదీశ్ ఎన్నికైనాడు.

తన సమీప బి. కె. డి. అభ్యర్థిపై 1270 వోట్ల మెజారిటీతో గెలుపొందాడు.

దీనితో 426 స్థానాలు గల ఉత్తరప్రదేశ్ శాసనసభలో కాంగ్రెస్ బలం 216 కి పెరిగింది.

ఐ.ఎన్.టి.యు.సి తగవులు

నవాబ్‌ఖాన్ విజ్ఞప్తి

హైదరాబాదు, మే 30

ఆంధ్రప్రదేశ్ ఐ. ఎన్. టి. యు సి. వ్యవహారాలను వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని పరిష్కరించవలసిందిగా ఐ. ఎన్. టి. యు. సి. కార్యాచరణ సంఘ నాయకులు శ్రీ నవాబ్‌ఖాన్ కేంద్ర ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షులు శ్రీ భగవతికి, రాష్ట్ర) ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర) ఐ. యస్. టి. యు సి వ్యవహారాలను (ప్రధానంత్ర పద్ధతులలో పద్ధతులు చెయ్యాలని కార్యాచరణ సంఘం కృత నిశ్చయంతో వున్నట్లు నవాబ్‌ఖాన్ నేడిక్కడ చెప్పారు.

ఐ.యస్.టి.యు.సికి అనుబంధంగావుండిన 80 శాతం యూనియన్లపై కార్యాచరణ సంఘం అధికారంగలిగివున్నట్లు ఆయన తెలిపారు.

శాసనసభ్యుల ఎన్నికలకార్యక్రమం

హైదరాబాద్, జూన్ 1

రాష్ట్ర) శాసనసభ నియోజకవర్గంనుండి 1976 లో రాష్ట్ర శాసనసభకు జరిగే ద్వైవార్షిక ఎన్నికలలో 10 స్థానాలకు ఎన్నిక జరగాల్సివుంది. క్రింద పేర్కొన్న నియోజక వర్గాలలో ఎన్నికలు పరిపాటి మరియడంచేత ఖాళీగా ఏర్పడుతున్నాయి. శ్రీ యుతులు అబ్దుల్ ర